

— బలివాడ కాంతారావు

నలుగురు నవ నాగరికులు, యువకులు, డబ్బుకు వెతుక్కునే అవసరం లేనివాళ్ళు గోవా విలాస యాత్రకు వచ్చారు. మార్మ గోవా హార్బరుకు అయిదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక ద్వీపానికి వెళ్ళడానికి ఒక మోటారు బోటును అద్దెకు తీసుకున్నారు. ఆ వేళ ఉదయం అక్కడ వదిలి, మరునాటి రోజు అదే సమయానికి వచ్చి తిరిగి తీసుకుపోవాలి.

క్రిస్టమస్ పండుగ ఇంకా వారం రోజులుంది. బోటు కదులుతూంటే నలుగురూ ముందుపక్క బెంచీమీద కూర్చున్నారు. ఉదయపు ఎండ నీలి నీటిని వెండిద్రవంగా మార్చింది. ఈ నీటిని కోసుకుంటూ బోటు కదులుతూంది. జారీ నది సంగమ ప్రదేశంలో కొండ శివార్లలోని కొబ్బరి తోటలు రమణీయంగా కనిపిస్తున్నాయి. అక్కడా, అక్కడా తుప్పలమీద అల్లుకున్న పూల తీవలు మనసును ఆహ్లాదపరుస్తున్నాయి. ఇటూ, అటూ చేపలు పట్టే చిన్న పడవలు, ఇనుప ఖనిజాన్ని మోసుకు వచ్చే బార్జీలు, ఆ ఖనిజాన్ని విదేశాలకు తీసుకుపోయే లంగరు వేసుకున్న పెద్ద ఓడలు.

బోటు కదులుతున్నా చలి లేదు. ఆకాశం లేత నీలిరంగు మధ్య తెల్లని మచ్చలను పులుముకుంది. పడమటి దిక్చక్రం అల్లుకున్న పొగమంచుతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్లుంది. వెళ్ళబోయే ద్వీపం కనిపిస్తున్నా, ఇంకో గంట ప్రయాణం తప్పదట. తెల్లని కన్పించే పిట్టలు. సముద్రంలో ఉన్న "బోయ్"ల మీద గుంపులు గుంపులుగా చేరుతున్నాయి. అందులో కొన్ని బోటు పక్కకే ఎగిరి నీటిపై నల్లని తారురోడ్డుమీద మనిషి నడుస్తున్నంత సులువుగా కదులుతున్నాయి.

ఒక పిట్టను అందుకోబోయి ఒక యువకుడు— "సీ గల్" అని ఇంగ్లీషులో అరిచాడు. చేయి చాపినా అది తుర్రున ఎగిరిపోయి, తన ఆహారాన్ని అందుకుని మళ్ళీ బోటుపక్కకే వచ్చింది.

"ఈ సీ గల్ క్రితం జన్మలో నీ ప్రియురాలేమో? నిన్ను వదలటం లేదు." ఇంకో యువకుడు చమత్కరించాడు.

మూడవ యువకుడు ప్రేమగీతాలు ఆలాపించుకుంటూంటే, నాలుగవవాడు ఆకాశాన ఎగిరే విమానంవైపు దృష్టి సారించాడు. ఎండ ముదురుతున్నకొద్దీ సముద్రం ముదురాకు పచ్చని రంగును పులుముకుంది. ఎక్కడా ఈ పిట్టలే. పట్టుకుని ముద్దులాడ ముచ్చటగా ఉన్నాయి. అందుకోదగ్గ దూరానికి వచ్చి దూరంగా పోతున్నాయి. నలుగురూ ప్రయత్నిస్తున్నారు— ఎలాగైనా ఒక పిట్టను పట్టుకోవాలని. వీళ్ళ తాపత్రయం తిలకిస్తున్న బోటు నడిపేవాడు తన బొంగురు గొంతుకతో— "మనుషుల మధ్యకు వచ్చిన 'పోవనార'కి దాని భద్రత దానికి తెలుసు" అని కొంకిణీలో అరిచాడు.

నలుగురూ తలలు తిప్పి బోటు చక్రం దగ్గర నిలుచున్న ఆ మొరటు మనిషివేపు చూశారు. వాడు ఏనుగు దంతాలు చూపించి మరీ నవ్వుతున్నాడు. బోటు ద్వీపం ఒడ్డుకు కొంత దూరంలోనే ఆగింది. బోటు నడిపేవాడు "రొజారో" అని కేక వేశాడు. అప్పుడే ఒక నాటు పడవ వాళ్ళవేపు వస్తూంది. మొలతాడులో దోపిన 'కాస్టి' (గోచీ), నల్లని నీగ్రో కట్ జుత్తుకు చుట్టిన గుడ్డ. తిరిగిన కండలన్నీ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒక గ్రీకు శిల్పం కదులుతున్నట్లు కనిపిస్తున్నాడు. ముందు వాళ్ళు తెచ్చుకున్న సరంజామా దించాక ఒక్కొక్కరూ పడవమీదకు దిగారు. మోటారు బోటు తిరుగు ప్రయాణమైంది.

"వాట్ ఎ బ్యూటిఫుల్ ఐలెండ్!" అని ఆవేశంతో అరిచాడొక యువకుడు. ఎగుడు దిగుడు గుట్టల మధ్య మట్టిలో లేచిన చెట్లూ, పొదలూ అందాన్ని అపురూపంగా అమర్చాయి. కొబ్బరిచెట్ల మధ్య ఆ ఆకులతో కట్టిన పర్ణశాల వారి నివాసం. సముద్రతీరంలో మైదానంలా ఉన్న ఇసుక మధ్యలో ఒక శిథిలమైన కోట. కాలిబాట మీద ఎగబాకితే ఆ శిఖరంపై ఒక శిలువ. అక్కడ నిలుచుని రెండవవేపు చూస్తే లోతైన అఖాతానికి ఆనుకున్న నిటారు కొండ ఇది. ఇక్కడ కాలు జారితే తిన్నగా సముద్రంలోనికే. పట్టుకోవడానికి ఒక తుప్పయినా మొలవలేదు.

ఈ నలుగురిలో ఎవరికీ ఈత రాదు. కళ్ళు తిరిగాయేమో గబ గబ కొండ దిగిపోయారు. తలా ఒక 'గోరై' (గేలం) పట్టుకున్నారు. గేలానికి ఎర్రయ్య పొదిగి తూర్పువేపు లోతుగా ఉన్న అఖాతం ఒడ్డున గట్టులపై కూర్చుని గేలం వేస్తున్నారు. అక్కడ కూర్చుని చూస్తూంటే వాస్కోడగామా నగరం సముద్రంలో మధ్య పెరుగు పెట్టుతున్న పడుచులా కనిపిస్తూంది. ఆ విశాలమైన తీరాలు ఎండలో తెల్లగా మెరిసిపోతున్నాయి.

చేపల ఆశ చాలా గొప్పదట! చేపలు పడుతున్నా, వీళ్ళకు ఆశ తీరటం లేదు. వాళ్ళ కళ్ళు ఆ గేలంలా చుట్టూ చూస్తున్నా, కనీసం పొదలమీద ఉన్న రంగు రంగు పూలచుట్టూ ఒక సీతాకోక చిలుకైనా కదలటం లేదు.

"చూశావా, ఆ వంకీలు తిరిగిన తీవలు?"

"అటు చూడు—గాలికేవణికిపోతున్నపచ్చగడ్డి."

"ఆపైన వెచ్చని కిరణాలు చూడు."

"గాలిలో తేమ, కొబ్బరినీటి తియ్యదనం."

"నా గేలంలో—ఇదిగో, ఇప్పుడే పడిన ఈ 'పిపటో', (పాలబొంత) నునుపు శరీరం చూడు."

"ఈ పిట్టల కూత, ఈ ఇసుక పాన్పు."

"దండగ...దండగ...ఇవన్నీ దండగ...దండగ." నలుగురూ అరిచారొక్కసారి.

"ఏ టన్నిటినింపి మన పురాణాల్లో చెప్పినట్లు ఒక్కో ముక్క తీసి, ఒక ఆడదాన్నిక్కడ దేవుడు సృష్టించి ఉంటే?"

"ఆఁ ఉంటే—ఇంక ఆనందం మోత మోసేద్దూ?" అని ఒకడన్నాడు.

"అరే భాయ్! దానిని నువ్వు మొయ్యాలి.



రక్షించాలి. అది ఇచ్చే సుఖంకన్నా ఏరాకే ఎక్కువరా, బాబా! అంతకన్నా సుఖం ఇచ్చేది తెచ్చుకున్నాంగా? ఆగు. మొదట రెండు వేద్దాం.'

"రోజారో! మంచినీరు!" అరిచా డొక యువకుడు. అటు చెట్టుమీదనించి జవాబు వచ్చింది. రోజారో కొబ్బరి చెట్టుమీద ఉన్నాడు. కాయలు క్రింద పడుతున్నాయి. కొన్నేసయ్యాక వాటిని పీళ్ళ బొండాలు తెచ్చాడు. తాగి "ఇంకా, ఇంకా" అన్నారు. తాగాక రోజారో పీళ్ళ మొలలు చేతికందంలో కక్కుకొని తీసిన చేపల వేపుచూసి—

"ఇవేం చేపలు? అబ్బే! ఈ 'గుర్' (జల్ల) తినకూడి. ఇది రుచిగా ఉండదు. ఈ 'పెలా,' 'అంబోడ్' ఫరవాలేదు. ఈ 'షివట్'లో ముళ్ళు ఉంటాయి. మీ రెప్పుడైనా 'తమ్‌సా' తిన్నారా?" అన్నాడు.

వాళ్ళు లేదన్నట్లు తల ఊపారు.

"ఈ ఉడయు ఒక్కటే నాకు దొరికింది. అదొక్కటే వాలు మీ నలుగురికి. తెచ్చేదా? వస్తారా?" నలుగురూ లేచి వాడివెంట పడ్డారు. ఏదో ఇక్కడ ఈ పేటకాక ఇంకేదో ఉన్నట్లుంది, చూడాలని వెళ్ళారు. ఇంతవరకు వీళ్ళకు ఈ తోవ ఉన్నట్టే తెలియదు. అలా తూరుపువేపు పొదల మధ్య దారిన్నీ కాలిబాట నించి కొన్ని పైకెక్కారు. ముందు బొప్పాయి చెట్టు కనిపించింది. చెట్టు నిండుగా కాయలు. రెండు ఇక్కడి చెంబుల్లాంటి పండ్లు కూడా వ్రేలాడుతున్నాయి. ఆపైన ఒక మైదానం. పొలివచ్చేటు సులువుగా దానిపై దిగవచ్చు. ఆ మైదానం ఒడ్డున ఒక పేట. తూరుపు దిక్కువైపు తిప్పంచి చుట్టూ మూడు వరసల రోజ్ పిల్లాలు విరబూసి ఉన్నాయి. ఎరుపు, పసుపు, గులాబీరంగు ముద్ద మందారాలు ముందుకు తొంగిచూసి ఉన్నాయి. ఈ అందం చూసి ఒక యువకుడు అన్నాడు:

"ఈ భర్యే (చేపలవాడు) అందాన్ని సృష్టించ గలడు; అనుభవించగలడు."

"ఇక్కడ ఇలాంటి ప్రజలు ఉండబట్టే గోవా అందంగా ఉం"దని ఇంకొక యువకుడు అన్నాడు.

"అంత వేగిరం తీర్పు చెప్పక" అన్నాడు మూడవవాడు. పేకముందు నిలుచుని రోజారో—"ఇజాబిల్—ఓ—ఇజాబిల్—ఆ తమ్‌సా తీసుకురా" అన్నాడు.

ఆ చేపను పట్టుకుని ఇజాబిల్ గుమ్మం దగ్గరికి వచ్చింది. చేతిలో చేప మాడు ఎరుపు రంగులో ఉంది. ఆమె శరీరం అదే రంగులో ఆ చేపలా పుష్టిగా ఉంది. చేపలవాళ్ళు వేసుకునే 'కవడ్' దుస్తుల్లో ఉంది. కాలి మడుకుల దిగని ఆ కట్టుపైన మెరిసే యౌవనపు ఒంపులను కప్పని జాకెట్టు — చేపవేపు బదులు బలిష్ఠంగా ఉన్న ఈ ఆడదాని ఒంపు సొంపులవేపు నలుగురి దృష్టి పడింది. రోజారో చేపను అందుకుని, "మీకోసమే ఉంచాం" అన్నాడు.

ఆమె లోపలకు వెళ్ళిపోలేదు. ఒక అడుగు ముందుకు వేసి నిశ్చలంగా నిలుచుంది. ఆమె కాళ్ళు వణకలేదు. నలుగురు యువకుల కాళ్ళు వణికిపోతున్నాయి. మాటలు తడబడుతున్నాయి. అందులో ఒకడు "ఇదెంత?" అన్నాడు.

రోజారో ఫక్కున నవ్వాడు.

"దీని ఖరీదు అడుగుతున్నారా? దీనికి విలువ లేదు. ఎందుచేత? మేము మా గౌరవనీయులైన అతిథులకు ఇస్తున్నాం. మీలాంటి ఏ పెద్ద మనుషులు ఇక్కడికి వచ్చినా, వాళ్ళంతా మా అతిథులే. ఈ బొప్పాయి పళ్ళు వాళ్ళకోసమే. ఆ కొబ్బరికాయలు ఎన్నయినా తీసుకోవచ్చు. మీరు నవ్వుతూ, తృప్తిగా వెళ్ళిపోతే అదే మాకు ఆనందం." అలా కొంకిణీలో చెప్పుకుపోతున్నాడు.

ఇంతలో ఇజాబిల్ బొప్పాయి పండును వెదురు బొంగుతో పొడిచి దించింది. అది పట్టుకుని వచ్చిన అయిదుగురు తిరిగి వెళ్ళారు. రోజారో చేపను బాగుచేసి వండాడు. వాళ్ళు తెచ్చిన రొట్టెలు తినేముందు 'బీర్' సీసాలు విప్పారు.

"బీర్ తాగు" అన్నా డొకడు రోజారోతో.

"బీరా? వద్దు."

"ఏం?"

"ఆ ఉత్తినీరు నేను తాగేస్తే మీకేం మిగలదు" అని నవ్వుతూ, "నా పెళ్ళాం నాకోసం చూస్తూ ఉంది. తిన్నాక వస్తాను" అంటూ కొండ ఎక్కి పోయాడు. కడుపు నిండాక నలుగురికీ ఏమీ



తోచలేదు. పేకాటలో వాళ్ళకు అన్ని రాణీలా 'ఆటీన్' రాణీల్లాగానే కనిపిస్తున్నాయి. అందరూ ఆటీన్ రాజులన్నట్లు మాట్లాడుతున్నారు. రోజా నవ్వు ఇక్కడికి వినిపిస్తూంది.

"వాట్ ఎ ఫూల్ గాడ్ ఈజ !" అన్నాడొక యువకుడు.

"బహుశః దేవుని జన్మదినం ఏప్రిల్ ఒకటవ తారీఖు అయి ఉండాలి" అన్నాడింకొకడు.

"ఈ బ్రూట్ — ఈ రఫియన్‌కి— కాకి ముక్కుకు దొండపండులా—ఎ మెజెస్టిక్ లవ్లీ ఉమెన్." ఇంక మాట రాలేదు.

కొబ్బరి నీరు మళ్ళీ మళ్ళీ తాగినా వీళ్ళలో వేడి చల్లారలేదు. పొద్దు వాలిపోతూ తూరుపు మేఘాల్లో






# ఫూప్-సీ®

పొందండి

ఫూప్-సీ ఫీడర్ పిల్లలకు అతి ఆవశ్యకమైనటువంటి స్వాభావికమైన ఆనందాన్ని ఇస్తుంది.




**మీరు పిల్లలకు పాలివ్వ వలెనని ఎంత ఆరాట పడ్డప్పటికీ కొన్ని సమయాల్లో ప్రకృతి మీకు సహకరింపక పోవచ్చును.**

దిగులు చెందకండి. ఫూప్-సీ ఫీడర్‌ని నమ్మండి. అది మీరు పిల్లకి ఇచ్చే ప్రేమని రక్షణని ఇస్తుంది. పిల్లలు హాయిగా మృదువుగా చప్పరించుతూ సుఖముగా పాలు త్రాగుటకు కావలసిన విధంగా మృదువైన నిప్పల్, తగు మోతాదులో పాలువచ్చేటట్లు సీసా ప్రత్యేకంగా తయారు చేయబడినది. పిల్లలు వారి పాలకోసం బాధపడ నవసరం లేదు. పాలు ఇచ్చేటప్పుడు ఏ విధమైన కష్టము ఉండదు—పాలు పట్టిన తరువాత వారు ఏ మాత్రము అలసిపోరు.

మీ పిల్లలకు పాలు ఫూప్-సీ ఫీడర్‌తో ఇవ్వండి వారు నిజంగా తృప్తిగా ఉంటారు. కారణం వారికి సరియైన పోషకపదార్థం లభిస్తుందిగనుక. పిల్లలు పెరుగుతున్న కొలది, ఫూప్-సీ ఫీడర్‌ని నమ్మినందు వలన మీరు సంతోషిస్తారు.



**ఫూప్-సీ®**

భారత దేశంలో అత్యధికంగా అమ్ముబడుతున్న బేబిఫీడర్స్ మరియు నిప్పల్స్

INNOVATION/BLD TEL/18


పెద్ద హరివిల్లును సృష్టించింది. పశ్చిమాన కదులుతున్న మబ్బు తునకలను కేన్వాస్ చేసి, దినకరుడు ఎన్నెన్నో రంగుల చిత్రాలను సృష్టిస్తున్నాడు. చివరికి కొద్ది క్షణాల్లో అలలో తేలి వణికిపోతూ ఒక్కసారి బుడుక్కున మునిగిపోయాడు. మునిగిపోతూ ఆ వణుకును వదిలి వెళ్ళాడేమో రాను రాను చిన్న చలి వేస్తూంది. తూరుపు తిరిగితే మబ్బుల మధ్య ఒక ట్యూబ్‌లైటులా కనిపిస్తున్న చందమామ రాను రాను పల్లని కోడిపెట్ట నించి జారిన గుడ్డులా కనిపించాడు. అప్పుడే వెన్నెల వెలుగులో సముద్రం తెల్లని పొర కప్పుకుని గెంతుతూంది. దూరాన నాస్కో నగరం దీపాల తోరణాలతో వెలుగొందుతున్న పెద్ద ఓడలా ఉంది.

పెట్రొమాక్స్ లైటు వెలిగించారు. వంట చేశారు. మంటమీద వంట చేశారు. వంట అయ్యాక ఉప్పు నేడి చాలదని చుట్టూ కూర్చున్నారు. ఎన్నెన్నో పక్షులు గూళ్ళు చేరుకున్నాయి. ఇదివరకు వీళ్ళు వినుగురా వినని స్వరాలు వినిపిస్తున్నాయి.

అలాంటప్పుడు "రోజా! నాకు చెప్పని ఒక సెల్ఫ్ విస్కీ. అందులోంచి [illegible] బుస్సులు తీసి బయట పెడుతూ, "ఛీర్స్" అంటూ [illegible] తీశారు.

"రోజా! ఇంతవరకు నేను నీ అతిథిని, ఇప్పుడు నువ్వు నాకు అతిథివి. నీ ఇష్టం. నేను అడ్డు రేదు. మాకు సిగరెట్ పోయినా పరవాలేదు. ముందు అతిథిని సత్కరించాలి" అన్నాడు యువకుడు.

కొద్ది క్షణాల్లో "ఛీర్స్" అంటూ గ్లాసులు ఢీకొన్నాయి.

"రోజాలో సుఖంగా ఉండాలి" అని ఒకడు అరిచాడు.

"ఇద్దరూ సుఖంగా బతకాలి" అని ఇంకొకడు.

"రోజా! ఈ ద్వీపానికి ఎలా వచ్చావ్?" అని వేరొకడు ప్రశ్నించాడు.

"ఈ ద్వీపం చుట్టూ సముద్రం ఉంది— లోతు సముద్రం. కానీ, అడుగున మట్టి సరిపడే ప్రవాహం లేదు. ఇక పడవల వాడికి బోటు అక్కర్లేదు. రెండు చేతులతో బావిలో ఈదినట్టు ఈదేయవచ్చు. ఈ కొండమీద మంచినీటి బావి ఉంది. సమృద్ధిగా ఉంది. ఇక చేపలంటారా? అదిగో, ఆ 'నాగ్' (వల) అక్కడ వదిలేస్తాను. తెల్లవారు ఝామునకు ప్రతి నిండా చేపలు చేరతాయి. మా నాన్న ఉదయమే బోటులో వచ్చి ఆ చేపలు తీసుకుపోతాడు."

"ఈ చెట్లూ, చేపలూ చూస్తూంటావు కదా? నీ కేమైనా యువరాలి ఇష్టం లేదా?"

"ఇష్టమే. వర్షాకాలంలో చేపలు దొరకవు. ఇక్కడ ఉండలేం. మిగతా కాలంలో ఉంటాం."

"వర్షాకాలంలో ఎక్కడ ఉంటారు?"

"అదిగో, అదు మా ఊరు కనిపిస్తూంది, బాగ్‌మాలో."

గ్లాసుమీద గ్లాసు గడగడా తాగేస్తున్నారు. అయినా, రోజాలోకి తాగినట్లు లేదు. మాటలు [illegible]

వస్తున్నాయి. అందులో ఒకడన్నాడు: "నీ పెళ్ళాం తాగుతుందేమో? పిలుస్తావా?"

"ఇజాబిఖెల్!" అని రెండే కేకలు వేశాడు. అటు నించి జవాబు లేదు.

"రావడానికి ఇష్టపడటం లేదు."

"ఎలా చెప్పగలిగావ్?"

"ఈ కొండద్వీపంలో ఉన్న వాళ్ళం ఇద్దరమే కదా? మా భాష మాది. మీకు అర్థంకాదు."

"పోనీ, తీసుకువెళ్ళి ఇవ్వకూడదూ?"

"ఇంతకన్నా మంచి సరుకు ఇంట్లో ఉన్నది. కావలిస్తే అదే తాగుతుంది."

"అయితే మీకు ఇక్కడ ఎలా ఉబుసు పోతుంది?"

"ఎందుకు పోదూ? చూసి ఆనందించడానికి ఇద్దరికీ కళ్ళున్నాయి. ఆనందించి అనుభవించడానికి అడ్డుగా మాకేం ఒంపులు లేవు. ఒకరి నొకరు వదిలి ఉండలేం మరి! మనను కల్లోలమైతే రక్షించడానికి ఈ దీవును తులసికోట ఉంది. ఆపైన కొండపై ఏసు ప్రభువు ఉన్నాడు."

"ఎప్పుడైనా కనిపించాడా?"

రొజారోకు కాస్త వేడెక్కింది. వాళ్ళంతా కలిసి ఒక బుడ్డి ఖాళీచేస్తే, వీడొక్కడే ఒకటి ఖాళీ చేశాడు. ఇంచుమించు నృత్య భంగిమతో— "మనిషి మూర్ఖుడై చూడడు. ప్రభువు ఎక్కడ లేడు చెప్పు? నీలోన—నాలోన—ఇజాబిల్ లోన. అదిగో, ఆ చెట్లమీనున్న కొబ్బరికాయల లోపల దాగున్న నీటిలో లేడా?" అన్నాడు.

"ఈ విస్కీలో ఉన్నాడా?" ఒక యువకుని ప్రశ్న.

"ఈ విస్కీ, ఫెన్నీ, రమ్, జిన్—ఇవన్నీ ప్రభువు సృష్టే. వాటిలోనూ ఉన్నాడు. కానీ, ఒక్క మాట!" నాలిక లాగుతూంది. మాటలు తడబడుతున్నాయి. మనిషి వూగిపోతున్నాడు.

"ఇన్నావా? ఒక్క మాట. ఇదిగో...ఇదేటి? ఇస్కీ—ఇది సెబువు సృష్టి." పక పక నవ్వుతూ, "అందుకే ఇందులో సెబువు ఆ దేముడున్నాడు. కానీ, ఈ దేముణ్ణి తాగేశాక పాపం సేశావో దేముడు ఇస్కీనించి, నీనించి పారో!" పళ్ళన్నీ చూపించి నవ్వి, "దేముడు పారిపోనాడు. ఎందుకు పారిపోనాడు? పాపిష్నోడిని ఎంటతరిమి ఒళ్ళు చితగొట్టడానికి! తెలిసిందా? అది దేముడి న్యాయం—ఇది మనిషి న్యాయం" అన్నాడు.

"ఏది మనిషి న్యాయం?"

"దేముడిసేత పాపం సెయ్యించడం— ఎంత తెలివి తక్కువోడు మనిషి!"

"ఇంద, ఈ సరుకు తాగు. ఆ బుడ్డి ఖాళీ కదా?"

రొజారో ఆ గ్లాసు అందుకుని గుక్కెడు తాగి, "సరుకు తియ్యగా ఉన్నాది. నానా సరుకు వాసన లేస్తున్నాయ్" అంటూ ఇటూ, అటూ డాన్సు చేస్తూ కొంకణీ జానపద గేయం కమ్మగా ఆలాపిస్తున్నాడు. గిటారు మీద పాడుతున్నట్లు ఇంపుగా వుంది. దాని అర్థం ఇది:

"షకావనారా—షకావనారా!
నడుం సన్నని నగ్నసుందరి
షకావనారా—షకావనారా!
అలలమీద నడిచే షకావనారా
ఆకాశానికి ఎగిరే షకావనారా
నిన్నందుకోబోయి షకావనారా
నీట మునిగానూ షకావనారా."

ఆ చివరి మాటలు నోట ఇంకా ఉండగానే రొజారో నీట మునగలేదు గానీ, భూమిమీదే కుంభకర్ణుడులా పడిపోయి కొంతసేపు అదేదో వాగుతున్నాడు. తరవాత వూపిరి వినిపిస్తూంది.

"ది రఫియన్ రొజారో చచ్చాడు" అన్నాడొక యువకుడు.

"దేవుడు ఫూల్ కాడని ఇప్పుడు మనం నిరూపించాలి" అన్నాడింకొకడు.

"అందుకే ఇక్కడి అందాలన్నీ రంగరించి ఒక మంచి రంగు..."

"ఇక్కడి రంగు రంగు పూలనుంచి ఒక కొత్త మధువు.."

"ఆ మధువు గ్రోలమని ప్రభువు నలుగుర్నీ ఆదేశించాడు." అరిచాడు. నలుగురూ అలాంటి గీత మేదో ఆలాపిస్తూంటే పైనించి కమ్మని స్వరం "రొజారో" అని పిలుస్తూంది.

గట్టిగా సమాధానం ఇవ్వకుండా "నేనే రొజారో" అంటూ ముందుకు వెళ్ళాడొక యువకుడు.

"నేను రొజారోని" అంటూ వాడి ముందుకు వెళ్ళాడు రెండవ యువకుడు. ఇలా ఒకరితో ఒకరు పోటీపడేలోగా నాలుగుసార్లు పిలుపు. చివరికి నలుగురూ కలిసే పైకి వెళదామని సమాధాన పడ్డారు. అందులో ఒకడికి అనుమానం వచ్చింది. తోవలో పాములు ఉండవుకదా? తేళ్ళు ప్రాకవు కదా? లైటు పట్టుకుని వెళదామని నిర్ధారించుకునేసరికి తుప్పల్లో చప్పుడు కాగానే నలుగురూ ఉలిక్కిపడి వెనకకు వచ్చారు.

వెన్నెల కప్పిన మబ్బులు చెదిరిపోవటంవల్ల ఇజాబిల్ నడుముపైనున్న శరీరభాగం కదులుతూ రావటం స్పష్టంగా కనిపించింది. "రొజారో" అని పిలుస్తూనే వస్తూంది.

"నేనే రొజారోని" అన్నాడొక యువకుడు.

వాడిని తోసుకుంటూ ముందుకు వచ్చి, నేల మీద నిటారుగా పడి ఉన్న రొజారోని చూసి, "ఏం ఇచ్చారు మీరు?" అంది.

"విస్కీ."

"కాదు, కాదు. రమ్."

"రమ్ కాదు, ఫెనీ."

"ఫెనీ కాదు, జిన్."

"జిన్ కాదు, ఉత్తి గోల్డ్‌స్పాట్."

"అదేదీ కాదు. అంతా కలిపి కాక్‌టెయిల్" అని ఒకడు మీదికే వచ్చాడు. కుడి చేయి దండ పట్టుకోబోయాడు. ఆమె ఒక్కసారి విదిలించుకోగానే నేలమీద పడ్డాడు. మిగతా ముగ్గురూ చుట్టుముట్టేశారు. ముగ్గురి మధ్యలో ఇరుక్కుంది.

"రొజారో!" అని గట్టిగా అరిచింది. వాడు "హా: !" అంటున్నాడు కానీ లేవటం లేదు. నాలుగవవాడు లేచి మధ్యగా ఉరికి ఆమె నడుము చుట్టూ చేయి పోనిచ్చాడు. ఆ పట్టు భల్లూకం పట్టులా ఉంది. అయినా కరిచి విడిపించుకుని



వాణ్ణి కాలితో తోసింది. గొలుసుకట్టులా చేతులు కలుపుకున్న మిగతా ముగ్గురూ దగ్గరైపోయారు. ఒకపక్క ఆ గొలుసును తెంపి ఒక్క గెంతేసి పరుగెత్తింది. నలుగురూ ఆమెవెంట పరుగెత్తారు. రాయా రప్పా అనకుండా ఎటు

క్రొత్త
సాటిలేని
కేమలిన్
పిస్టన్ పెన్నులు
మీ సమయం వృథాకాదు.
సిరా పోసేటప్పుడు ఏమాత్రం ఇబ్బంది వుండదు. కేమలిన్ పిస్టన్ పెన్ను యొక్క నిర్మాణపు తీరు మీ పనిని ఎంతో సులభం చేస్తుంది.
ఒకసారి నింపండి. తేడా గమనించండి.

నింపడం ఎంతో సులభం
పిస్టన్ క్రిందికి తోయండి.
సిరాలో ముంచండి.
పిస్టన్‌ను పైకి లాగండి.
అంతే— పెన్ను నిండింది!
ఇరిడిషన్
పిస్టన్ పెన్ను 48
SI792 Tel

పరుగెత్తినా అక్కడ పెళ్ళే. నలుగురు యువకుల బలమే కాదు, నాలుగు మత్తు బుడ్డీల సత్తువతో బంతిలా గెంతుతున్నారు. ఇక భూమిమీద ఉంటే ఆ బట్టలు ఎగిరిపోతాయి. ఆమె మానం కాలిపోతుంది. చేతు లాడించినా ఎగరలేదు. దండ పెట్టినా దయా దాక్షిణ్యాలు దొరకవని తెలుసు. ఇంక మిగిలిం దొక్కటే. అదే—చప్పున నీటిలోనికి గెంతేసింది. దానితో నలుగురూ ఆగిపోయారు. బతకాలన్న వాంఛ బలీయమై మృగతృష్ణను అణిచి వేసింది.

అలా చూస్తున్నారు. కొద్ది నిమిషాలు నీటిలో ఏదో కదులుతున్న శబ్దం వినిపించింది. తరవాత ఏమీ లేదు. తిరిగి పర్ణశాల దగ్గరకే వచ్చారు. ఒకరి ముఖా లొకరు చూసుకుంటున్నారు. ఒకరి కంటికి ఒకరు నేరస్థుల్లా కనిపిస్తున్నారు. మిత్రులు శత్రువులై వున్నారు. గేలం వేసి చేప నోటిలు అంత దూరంలో కంపు కొట్టుతున్నాయి. కల్పిత గేలిం వేసిన అమ్మాయి లేలి అలానే కంపు కొట్టు తుంది. తప్పదు!

"పోలీసులు వస్తారు. ఏం చెయ్యాలి?" అని ఒకడంటే—"ముందు బోటు వస్తే అక్కడికి వేర్దా మెలాగో ఆలోచించు" అన్నా డింకొకడు. రాత్రి సమస్తం స్ఫురద్ధి లేక్కు ఆలోచనలతో అయోమయావస్థలో పడ్డారు.

"వాడి కిచ్చిన కాక్‌టెయిలే మనకీ శరణ్యం— ఎంత హాయిగా పడున్నాడో?"

నలుగురూ కాక్‌టెయిలు కాస్త పెద్ద డోసే వేసుకున్నారు. రోజారోలా గెంతి పడలేదు. పడుస్తూ కూలబడిపోయారు.

రోజారోకి తెలివి వచ్చేసరికి వెన్నెల పడమటి వేపు ఉంది. ఒక్కసారి ఇటూ, అటూ చూశాడు. నిప్పు ఇంకా పూర్తిగా ఆరిపోలేదు. అఖాతంమీది గాలిలో ఏదో సంగీతం వినిపిస్తూంది. లేచి కూర్చున్నాడు. పక్కనే ఎండిన కొబ్బరి మొండెం తునక లున్నాయి. చప్పున ఇజాబిల్ గుర్తుకు వచ్చింది. లేచి పైకి పరుగెత్తాడు. ఇజాబిల్ ఇంట్లో లేదు. అడుగున సముద్రంలో వేసిన వల వెన్నెల్లో కనిపిస్తూంది. ఆ దగ్గరలో ఉన్న పడవ కనిపించలేదు. గబగబ కొండదిగిపోయాడు. కొబ్బరి మొండెం ఒకటి నీటిలో తోసినప్పుడు కూడా నలుగురు యువకుల్లో ఒక్కడైనా లేవలేదు. ఒక కొబ్బరి మట్టను తెడ్డు చేసుకుని ఆ మొండెంపై ఎక్కి అఖాతంలో పడ్డాడు.

సూర్యోదయమైంది. "రోజారో" అన్న కేకలు వినిపించగానే ఒక యువకుడు కళ్ళు తెరిచాడు. అప్పుడే మోటారు బోటు వీళ్ళను తీసుకుని వెళ్ళడానికి వచ్చింది. అలా పడుకునే రోజారోవేపు చూశాడు. నిన్న రాత్రి ఎక్కడ, ఎలా పడి ఉన్నాడో అలానే ఇంకా పడి ఉన్నాడు. 'కొంప తీసి వీడూ చచ్చాడా?' అనుకుని గబ గబ లేచాడు. వాడు ఊపిరి పీల్చుస్తున్నాడు. మిగతా ముగ్గురిని తట్టి లేపి, "పదండి, పదండి. మన వాహనం వచ్చింది" అన్నాడు. వాళ్ళ ముఖంమీద నీరు చల్లాడు. అందరూ లేచి ఆదరా బాదరా అంతా సర్దుకున్నారు.

"రోజారో—అర్జెంటు" అంటూ బోటు నడిపేవాడు అరుస్తున్నాడు. రోజారో వీళ్ళు లేపితేగానీ లేవలేదు.

"అప్పుడే వెళ్ళిపోతారా? ఉండండి. ఇజాబిల్‌ను టీ చేసి తెమ్మంటాను."

"నీ టీకి చాలా థాంక్సుగానీ, వేగంగా ఆ బోటులో మమ్మల్ని వదిలేయి. వేగిరంరా, నీ పడవ తీసుకురా" అంటూ వాణ్ణి ముందుకు తోశారు. వాడు పడవ తెచ్చాడు. నలుగురూ ఎక్కి కూర్చున్నారు. వాళ్ళ దృష్టి అంతా నిన్న రాత్రి ఇజాబిల్ అఖాతంలో గెంతిన చోట ఉంది.

బోటు ఎక్కిపోయారు. రోజారో అన్నాడు "మర్యాదస్తులారా! మళ్ళీ ఎప్పుడొస్తారు?" అని. ఎవరూ మాట్లాడలేదు.

"ఈసారి వచ్చినప్పుడు మీ పెళ్ళాలను వెంట తీసుకుని రండి. నేను తప్ప తాగినా వాళ్ళను మేరీ మాతల్లా చూస్తానని మీకు హామీ ఇస్తున్నాను."

బోటు కదిలింది. అప్పుడే షావపారాలు బోటు పక్కలో కదులుతున్నాయి. నలుగురూ తిరిగి చూసేసరికి ఒక్కసారి ఇసుక ఒడ్డున నిలుచున్న ఇజాబిల్ కనిపించింది. తెల్లని చేతి గుడ్డను వీడ్కోలిస్తున్నట్లు కదుపుతూంది. ముందుకు తిరిగితే నలుగురి కళ్ళకూ ఒక షావనారా—ది సీ గల్—తెల్లని రెక్కలు కదుపుకుంటూ ఎగురుతున్నట్లు కనుపించింది.

*

## చిత్రకారులు

### హరిపాల్ త్యాగి

శ్రీ హరిపాల్ పరంపరాగత చిత్ర కళాధ్యయనం చెయ్యలేదు. వీరు ధరిత్రీ చిత్రకారుడనని తను గురించి అంటారు. నేర్చుకున్నదంతా తన జీవిత సంఘర్షణలోంచే నేర్చుకున్నారు. అందు చేతనే వీరు జీవితంలోని చేదుని, భయంకర స్థితిగతుల్ని చక్కగా చిత్రించడంలో సమర్థులయారు.

ఢిల్లీలో వీరి చిత్రాలు రెండుసార్లు ప్రదర్శిత మయాయి. 1969 లో వీరి చిత్రాలు మొదటిసారిగా ప్రదర్శింప



బడ్డాయి. జానపద జీవితాన్ని, జానపద కళల్ని వీరు ఎంతో నిశితంగా పరిశీలిస్తారనే విషయం వీరి చిత్రాలు మనకు తెలియజేస్తాయి.

ఉదాసీనత, వివశత మొదలైనవి వీరి చిత్రాలకు వస్తువు అయినందువల్ల వీరికి అమూర్త శైలిపై అభిరుచి ఉన్నట్టు మనకు విశద మవుతుంది. వీరు అస్పష్టమైన మసక రంగులు ప్రయోగిస్తారు.



### అమోల్ పాలేకర్

శ్రీ అమోల్ పాలేకర్ యువ చిత్రకారులు. వీరి చిత్రాలు మూడు సార్లు ప్రదర్శింప బడ్డాయి. 1967లో మొట్టమొదటిసారిగా వీరి చిత్రాలు ప్రదర్శిత మయాయి. ఆ చిత్రాలలో వీరు రవీంద్రుని 'గీతాంజలి'కి దగ్గరలో తన 'అంతర్జగత్తు'ని చిత్రించారు. రెండవ ప్రదర్శనలో నిర్వసన నారీమణులకు సంబంధించి తరుణ మనస్సుని చిత్రించారు. 1969 లో జరిగిన మూడవ ప్రదర్శనలో కేవలం అమూర్త తత్త్వం ప్రధానంగా గల చిత్రాల్ని ప్రదర్శించారు.

వీరు బొంబాయి జె. జె. లో కళాభ్యాసం చేశారు. వీరికి ఎన్నో బహుమతులు, స్కాలర్‌షిప్‌లు, సన్మానాలు లభించాయి. లండన్‌లో కూడా వీరి చిత్రం ప్రదర్శింపబడింది.

శ్రీ అమోల్ పాలేకర్ హిందీ, మరాఠీ నాటకాలలో మంచి నటుడు గాను, అంతకు మించి గొప్ప స్టేజి డైరెక్టర్ గాను పేరు పొందారు. ప్రముఖ స్టేజి డైరెక్టర్‌గా 1970 లో వీరు మహారాష్ట్ర ప్రభుత్వంవారి బహుమతి పొందారు.

—కాలిపు సోమరాజు